క్లుప్తంగా

వివేకానందుని జీవితం యువతకు ఆదర్శం



వివేకానందుని చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

నరుబుజ్జిలి: స్వామి వివేకానందుని జీవితం యువతకు ఆదర్శమని ప్రిన్సిపాల్ రాబిల్లి భూషణరావు తెలిపారు. జాతీయ యువజనోత్సవాల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శారదా రామకృష్ణ సేవా సమితి ప్రతినిధి మందపల్లి రామకృష్ణారావు, ఎన్ఎస్ఎస్ పీఓ దుగ్గివలస రాంప్రసాదు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాల సాధనకు కృషి



విద్యార్థులతో మాట్లాడుతున్న సీఎంఓ హరికృష్ణ

సారవకోట: స్థానిక కస్తూర్బా పాఠశాలలో 10వ తరగతి ఫలితాలలో ఉత్తమ ఫలితాల సాధనకు తగిన చర్యలు తీసుకుంటున్నామని సమగ్ర శిక్షా సీఎంఓ హరికృష్ణ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యా ప్రమాణాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సారవకోట కేజీబీవీలో 40 మంది విద్యార్థులున్నారని వారిలో ఉత్తమ ఫలితాల సాధనకు అన్ని చర్యలూ తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల హాజరు, మెనూ పరిశీలించారు. ఎస్ఓ శిరీష ఉన్నారు.

వార్షిక నివేదికలు అందించాలి

సారవకోట: ప్రభుత్వ పాఠశాలల వార్షిక నివేదికలు అందించాలని ప్రధానోపాధ్యాయులకు ఎంఈఓ ఎం.వి.రమణ సూచించారు. మంగళవారం స్థానిక ఎమ్మార్సీలో హెచ్ఎంలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2022 – 23కు సంబంధించి పాఠశాలల పూర్తి స్థాయి నివేదిక అందించాలన్నారు. అలాగే 2023 –24కు గాను బడ్జెట్ అంచనాలు తయారు చేసి అందజేయాలని సూచించారు. సర్వశిక్షా అభియాన్ సీఎంఓ హరికృష్ణ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వేంకటేశ్వర స్వామి తిరువీధి



వేంకటేశ్వరస్వామి ఉత్సవ విగ్రహం

సారవకోట: మండలంలోని చీడిపూడి కల్యాణ వేంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాన్ని సోమవారం రాత్రి భక్తిశ్రద్ధలతో తిరువీధి నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని చీడిపూడి, బుడితి, అవలింగి గ్రామాల్లో తిరువీధి నిర్వహించినట్లు అర్చకులు రామానుజాచార్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


కుర్చీల వితరణ



కుర్చీలు అందించిన లోలుగు మనోహర్ దంపతులు

పొందూరు: మండలంలోని లోలుగు గ్రామంలో గల రెండు అంగన్వాడీ కేంద్రాలకు లోలుగు మనోహర్ దంపతులు 60 కుర్చీలను మంగళవారం అందించారు. తమ పిల్లల పుట్టిన రోజు సందర్భంగా కుర్చీలను అందజేసినట్లు మనోహర్ తెలిపారు. చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఎంపీటీసీ లోలుగు లక్ష్మున్నాయుడు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పంచాంగం ఆవిష్కరణ



పంచాంగాన్ని ఆవిష్కరిస్తున్న జ్యోతిష్య పండితులు

నరుబుజ్జిలి: జ్యోతిష్యం ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ గుర్తించాలని శిష్టా ఉమామహేశ్వర శర్మ (సిద్ధాంతి) తెలిపారు. మంగళవారం చిన్నపాలెం గ్రామానికి సమీపం దంతపురి క్షేత్రంలో గల సోమాలమ్మ (దుర్గాంబ) అమ్మవారి ఆలయం ఆవరణలో జ్యోతిష్య తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా శోభకృత నామ సంవత్సరానికి (2023–24) సంబంధించిన పంచాంగాన్ని జ్యోతిష్య పండితులు ఆవిష్కరించారు. ఆలయ ధర్మకర్త మెండ సూర్యారావు, మావుడూరి అనిల్శర్మ, పలువురు వేదపండితులు పాల్గొన్నారు.

14 నుంచి అమ్మవారి 20 వార్షికోత్సవాలు..

ఈ నెల 14 నుంచి 17 వరకు సోమాలమ్మ అమ్మవారి ఆలయ వార్షికోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆలయ అర్చకులు మావుడూరి అనిల్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



నరసన్నపేట: సంక్షేమ పథకాల బుక్లెట్లను అందిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



కొత్తూరు: మెట్టూరు కాలనీలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

- ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన

నరసన్నపేట: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండలంలోని లింగాలపాడు, యారబాడు–ఐ కాలనీల్లో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 310 ఇళ్లకు ఎమ్మెల్యేతోపాటు వైఎస్సార్సీపీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. పార్టీలతో ప్రమేయం లేకుండా అర్హతే ప్రామాణికంగా పథకాలు అమలు చేస్తున్నామన్నారు. దేశంలో ఇతర రాష్ట్రాలతో పోల్చితే ఏపీలోనే సంక్షేమ పథకాలు అధికంగా ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. గొర్లె శ్రీదేవితోపాటు పలువురు మహిళలు గ్రామంలోని సమస్యలు ఎమ్మెల్యేకి దృష్టికి తీసుకువెళ్లారు. డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని, పింఛన్లు అందజేయాలని, ఇళ్ల బిల్లులు మంజూరు చేయాలని కోరారు. వీటిని పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గడపగడపకు నిధులతో డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని సర్పంచ్ యాబాజి రమేష్, ఎంపీటీసీ సురవరం పాపినాయుడులకు సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాన్ని అందరూ కలిసికట్టుగా అభివృద్ధి చేసుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో సీఎం జగన్ను దీవించాలన్నారు. ఎంపీపీ ఆరంగి మురళి, యారబాడు, వీఎన్పురం సర్పంచ్లు యాబాజి రమేష్, పుట్ట ఆదిలక్ష్మి, పోలాకి నర్సింహమూర్తి, ఎంపీటీసీ సురవరం పాపినాయుడు, స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు యాబాజి వెంకటరావు, ఎన్ని ఆనందరావు, యారబాటి కన్నబాబు, కోరుకొండ శాంతారావు, పార్టీ నాయకులు బార్ల వేణుగోపాలరావు, బొబ్బాది ఈశ్వరరావు, కనపల శేఖరరావు పాల్గొన్నారు.

నేడు యారబాడులో..

యారబాడు పంచాయతీ పరిధిలోని యారబాడు, కొటారపల్లి గ్రామాల్లో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ నిర్వహించనున్నారు. ఈ మేరకు సర్పంచ్ యాబాజి రమేష్ తెలిపారు. మండల నాయకులు పాల్గొంటారని తెలిపారు.

జగనన్నతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం..

కొత్తూరు: సంక్షేమం, అభివృద్ధి సీఎం జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని మెట్టూరు కాలనీ, మెట్టూరు గూడ, మెట్టూరు సెంటర్, మెట్టూరు బిట్–1 ఆర్ఆర్ కాలనీలో గడపగడపకుమన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ప్రభుత్వం పేదల కోసం అమలు చేస్తున్న పలు రకాల పథకాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వం ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా అందజేస్తున్న మొత్తాన్ని తెలియజేసిన కరపత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలను పార్టీలకు అతీతంగా అందిస్తున్నామన్నారు. నిర్వాసితలకు అదనపు పరిహారాల కింద రూ.256 కోట్లను సీఎం జగన్ మంజూరు చేసినట్లు చెప్పారు. ఇంతవరకు రూ.200 కోట్ల వరకు నిర్వాసితులకు అందించామన్నారు. మిగిలిన మొత్తం సీఎం జగన్ ఆధ్వర్యంలో అందజేస్తామన్నారు. వైఎస్సార్సీపీ మండల కమిటీ అధ్యక్షుడు సారిపల్లి ప్రసాదరావు, సర్పంచ్ మొజ్జాడ రుక్మిణమ్మ, పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, వైఎస్సార్సీపీ నాయకులు మొజ్జాడ చక్రపాణి, బూర్లె శ్రీనివాసరావు, బర్రి గోవిందరావు, గోగల వరప్రసాదరావు, పడాల లక్ష్మరావు, లోతుగెడ్డ తిరుపిరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సర్వీసులు ప్రారంభం



ఆర్టీసీ సర్వీసులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం: స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద రెండు అల్ట్రా పల్లె వెలుగు బస్సులను ఎమ్మెల్యే రెడ్డి శాంతి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాతపట్నం నుంచి నరసన్నపేట మీదుగా శ్రీకాకుళం కాంప్లెక్స్కు ఈ సర్వీసులు ఉంటాయన్నారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన పాతపట్నం ప్రజలు, ప్రయాణికులు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒడిశా, ఆంధ్రా ప్రాంత ప్రయాణికులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. శ్రీకాకుళం ఆర్టీసీ డీపో మేనేజర్ కె.ఆర్.ఎస్.శర్మ, ఎంపీపీ దొర సావిత్రమ్మ, ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్లు కె.అర్జునుడు, ఎం.తాతయ్యలు, ఎంఎస్ఎంఈ డైరెక్టర్ వై.వెంకటరమణ, వైఎస్సార్సీపీ నాయకులు బి.నారాయణమూర్తి, పనుకు మోహన్, ప్రహల్లాద పుల్లాయ్, పడాల గోపి, చీకటి రాజు, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లు మంజూరు చేయాలని వినతి



ఎమ్మెల్యే రెడ్డి శాంతికి వినతిపత్రం అందజేస్తున్న వైఎస్సార్సీపీ నాయకులు

కొత్తూరు: మండల కేంద్రంలోని ఎస్సీ వీధిలో శిథిలావస్థలో ఉన్న 90 కుటుంబాలకు పక్కా ఇళ్లు మంజూరు చేయాలని కొత్తూరు గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకులు, వార్డు సభ్యులు కోరారు. ఈ మేరకు మంగళవారం పాతపట్నంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతికి వినతిపత్రం అందజేశారు. 1991లో జరిగిన అగ్ని ప్రమాదంలో 90 మందికి చెందిన ఇళ్లు పూర్తిగా కాలి బూడిదయ్యాయన్నారు. అప్పటి ప్రభుత్వం ఇచ్చిన నాలుగు వేలు నిధులతోపాటు ఆర్టిక్ స్వచ్ఛంద సంస్థ సిమెంట్ ప్లేట్లను సమకూర్చడంతో ఇళ్లను నిర్మించామన్నారు. 30 ఏళ్లు పూర్తికావడంతో సిమెంట్ ప్లేట్లు పెచ్చులూడి పలువురికి గాయాలయ్యాయన్నారు. పీఎంఏవై–వైఎస్సార్–యూడీఏ పథకం కింద పక్కా ఇళ్లు మంజూరు చేయాలని విన్నవించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో కొత్తూరుకు చెందిన వైఎస్సార్సీపీ నాయకులు పడాల లక్ష్మణరావు, గోగులు వరప్రసాదరావు, లోతుగెడ్డ జనార్దనరావు, సర్పంచ్ పెదకోట సాదుబాబు, వార్డు మెంబర్ దుర్గాశి దేవరాజు ఉన్నారు.

నేటి నుంచి ఉత్తరాంధ్రస్థాయి క్రీడా పోటీలు



మైదానాన్ని పరిశీలిస్తున్న చింతాడ రవికుమార్

ఆమదాలవలస: 'జగనన్న సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఆమదాలవలస మండలంలోని రావికండిపేటలో ఈ నెల 11, 12, 13 తేదీల్లో ఉత్తరాంధ్ర స్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించనున్నారు. ఈ మేరకు వైఎస్సార్ సీపీ నాయకుడు చింతాడ రవికుమార్ మంగళవారం తెలిపారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ రెండు క్రీడలకు వేర్వేరుగా బహుమతులు అందజేస్తామన్నారు. మొదటి బహుమతి రూ.50 వేలు, ద్వితీయ బహుమతి రూ.30వేలు, తృతీయ బహుమతి రూ.20వేలు, నాలుగో స్థానంలో నిచిలినవారికి రూ.20 వేలు అందజేయనునట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు సెల్ నంబర్లు 9963539264 , 9640992916లో సంప్రదించాలని కోరారు. అలాగే మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

రుచి, శుచి తప్పనిసరి



భోజనాలను పరిశీలిస్తున్న తహసీల్దార్ సరోజిని

మెళియాపుట్టి: ప్రభుత్వం పాఠశాలల్లో మెనూ తప్పనిసరిగా అమలు చేయాలని తహసీల్దార్ సరోజిని అన్నారు. మంగళవారం మండలంలోని బందపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. తరగతి గదులు, వంటశాల, మరుగుదొడ్లను పరిశీలించారు. నాణ్యమైన విద్యాబోధన చేయాలన్నారు. మధ్యాహ్నం భోనం రుచి, శుచిగా ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తూ.. నాడు–నేడు ద్వారా పాఠశాలలను తీర్చిదిద్దుతుందని, అధికారులు సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన ఆహార ధాన్యాలను పక్కదారి పట్టే అవకాశాలు లేకుండా చూడాలన్నారు. సిబ్బందికి పలు సూచనలను అందించారు. ఎంఈఓ ఎస్.దేవేంద్రరావు, వీఆర్వో సత్యనారాయణ ఉన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి



హిరమండలం: వాలీబాల్ టోర్నీని ప్రారంభిస్తున్న యువ హీరో విజయ శంకర్



క్రికెట్ పోటీలను వీక్షిస్తున్న తోట నందకుమార్, కుంచాల నూకరాజు

కొత్తూరు: యువత క్రీడల్లో రాణించాలని వైఎస్సార్ సీపీ నాయకుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నందకుమార్, పీఏసీఎస్ డైరెక్టర్ కుంచాల నూకరాజు అన్నారు. మండలంలోని పారాపురం రిజర్వాయర్ క్రికెట్ స్టేడియంలో పీపీఎల్ పేరుతో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ను మంగళవారం ప్రారంభించారు. ఇటువంటి పోటీలు గ్రామీణ క్రీడాకారులకు ఏంతగానో ఉపయోగపడతాయన్నారు. పారాపురం గ్రామానికి చెందిన సూపర్ కింగ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టోర్నీ నిర్వాహకులకు అభినందించారు. సంక్రాంతి సందర్భంగా ఈ టోర్నీని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కురిగాం ఎస్సీ వసతి గృహం వార్డెన్ దార రమేష్, నాగేశ్వరరావు, వి.హేమంత్ కుమార్, శ్రీనివాసరావు తదితరులు పలువురు పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నీ ప్రారంభం..

హిరమండలం: యువత క్రీడల్లో రాణించాలని జిల్లాకు చెందిన యువ హీరో విజయశంకర్ అన్నారు. సంక్రాంతి సందర్భంగా మండల కేంద్రంలో ఎంజీఆర్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ను మంగళవారం ప్రారంభించారు. విజయశంకర్ మాట్లాడుతూ.. యువతకు విద్యాతోపాటు క్రీడలు కూడా అవసరమన్నారు. క్రీడలు శరీరిక దారుఢ్యంతోపాటు మానసిక ఉత్సాహన్ని ఇస్తాయన్నారు. యువసేన అధ్యక్షుడు పోతురాజు శ్రీధర్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండో పోటీల్లో సత్తా



తైక్వాండో పోటీల్లో బహుమతులు సాధించిన విద్యార్థినులు

పోలాకి: ఈ నెల 6, 7, 8 తేదీల్లో హైదరాబాద్లో జరిగిన సౌత్జోన్ తైక్వాండో పోటీల్లో పోలాకి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినులు తమ సత్తాచాటి బహుమతులు సాధించారు. కె.శ్రావని, కె.ఎస్.భవాని, వి.బేబిశ్యామలిలను కళాశాల ప్రిన్సిపాల్ అన్నపూర్ణారావు అభినందించారు. అన్నిరంగాల్లోనూ రాణిస్తున్న విద్యార్థులకు సిబ్బంది నుంచి పోత్సాహం ఉంటుందన్నారు.

తోలాపి విద్యార్థికి బంగారు పతకం



గోల్డ్మెడల్ను చూపిస్తున్న విద్యార్థి నర్సింగరావు

పొందూరు: మండలంలోని తోలాపి ప్రభుత్వ హైస్కూల్లో పదో తరగతి చదువుతున్న జాడ నర్సింగరావు హైదరాబాద్లోని కోట్ల విజయ భాస్కరరెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన నేషనల్ తైక్వాండో చాంపియన్షిప్లో గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ టోర్నమెంట్ ఈ నెల 6, 7, 8 తేదీల్లో నిర్వహించారు. విద్యార్థి నర్సింగరావును పాఠశాల హెచ్ఎం కె.భూలక్ష్మి, పీడీ శ్రీనివాసరావు, తండ్రి జాడ శ్రీనివాసరావు, గ్రామస్తులు అభినందించారు.

ధాన్యం కొనుగోలుకు సహకరిస్తాం



మాట్లాడుతున్న మిల్లర్ల సంఘం ప్రతినిధులు

నరసన్నపేట: ప్రభుత్వం చేపడుతున్న ధాన్యం సేకరణకు పూర్తిగా సహకరిస్తామని, జిల్లాలోని అన్ని ప్రాంతాల మిల్లర్లనూ సమానంగా చూడాలని నరసన్నపేట రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు తంగుడు నాగేశ్వరరావు, తంగుడు జోగారావు, సీతారామరాజు అన్నారు. మంగళవారం నరసన్నపేటలో విలేకర్లతో మాట్లాడారు. జిల్లాలో పండిన ధాన్యంలో రైతుల అవసరాలకు పోనూ మిగిలిన ప్రతి ధాన్యం గింజా కొనుగోలు చేస్తామని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు ప్రకటించడం ఆనంద దాయకమన్నారు. అయితే జిల్లాలో కొన్ని మండలాలకు ఒకలా, మరికొన్ని మండలాలకు మరోలా నిబంధనలు అమలు చేస్తున్నారని, దీంతో నరసన్నపేట ప్రాంత మిల్లుర్లు నష్టపోతున్నారన్నారు. అలాగే లేవీ బియ్యం సేకరణ మరింత వేగం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్బీకేలు కొన్నింటికి టార్గెట్లు అయిపోయాయని ధాన్యం కొనుగోళ్లు నిలుపుదల చేశారని, దీనిని మళ్లీ పునరుద్ధరించాలని కోరారు. మిల్లర్ల సమస్యలు పరిష్కరించడంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ చేస్తున్న సహకారం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

అక్రమ నిర్మాణంపై దర్యాప్తు



దర్యాప్తు చేస్తున్న అధికారులు

మెళియాపుట్టి: మండలంలోని పెద్దపద్మాపురం గ్రామానికి చెందిన వ్యక్తి రెండు సెంట్ల స్థలాన్ని ఆక్రమించుకుని ఏకంగా ఇంటి నిర్మాణం చేపట్టినట్లు అదే గ్రామానికి చెందిన ఉర్లాన రుషి ఇటీవల ఎంపీడీఓకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆ స్థలాన్ని సచివాలయ భవన నిర్మాణానికి కేటాయించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై మంగళవారం మండల విస్తరణ అధికారి తారకేశ్వరి, ఆర్ఐ వైకుంఠరావు గ్రామంలో దర్యాప్తు చేశారు. ఆ స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టిన వ్యక్తి ఒక పట్టా చూపించారని, దానిని ఇదివరకే ఆర్డీఓ రద్దుచేసినట్లు విస్తరణ అధికారి తెలిపారు. మరోసారి సందర్శించి పూర్తి సమాచారాన్ని వెల్లడిస్తామన్నారు. వీఆర్వో శ్యామ్యూల్, పంచాయతీ కార్యదర్శి అప్పారావు, గ్రామస్తులు ఉన్నారు.

పింఛన్ల పంపిణీ

నరుబుజ్జిలి: అర్హతే ప్రామాణికంగా పింఛన్లు అందించడం జరుగుతుందని వైస్ ఎంపీపీ జి.వి.శివానందమూర్తి తెలిపారు. మంగళవారం వీరమల్లిపేట, సింధువాడ గ్రామాల్లో నూతనంగా మంజూరైన పింఛన్లు పంపిణీ చేశారు. పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ, వైఎస్సార్సీపీ నాయకులు, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

రేఖా సం. 107/2022–23, తే. 10.01.2023 ది.

గ్రామ పంచాయితీ కార్యాలయం, పాతపట్నం
టెండరు నోటీసు

శ్రీకాకుళం జిల్లా, పాతపట్నం మండలం, పాతపట్నం గ్రామ పంచాయితీ నందు దిగువనుదహరించిన షెడ్యూలులో చూపబడిన సామాగ్రి సప్లై చేయుటకు టెండర్లు నిర్వహించబడును. టెండరు దాఖలు చేయువారు టెండరు ధరావత్తు చెల్లించి తే 19.01.2023 ది ఉదయం 11.00 గం॥ నుండి మధ్యాహ్నం 1.00 గం॥ల వరకు గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద దిగువ సంతకం దారునిచే గాని, లేదా వారి అనుమతి పొందిన ఇతర ఉద్యోగిచే గాని సీలు వేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించబడిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 3.00 గం॥లకు అప్పటికి హాజరైన టెండరు దారుల సమక్షంలో తెరువబడును. మరియు షెడ్యూలు టెండరుదారులు టెండరు షరతులకు లోబడి పాల్గొనవలెను.

షెడ్యూలు (టెండరు)

వ.నెం.	సామాగ్రి వివరములు	సంవత్సరం	సప్లయి కాలపరిమితి	టెండరు ధరావత్తు
1	ఖాకీ యూనిఫారములు (ప్యాంటు షర్టు, చీరలు, జాకెట్లు, తువ్వాలు)	2022-23	15 దినములు	రూ. 2,000/-
2	కొబ్బరి నూనె, బారు సబ్బులు	2022-23	15 దినములు	రూ. 1,000/-
3	పాదరక్షలు	2022-23	15 దినములు	రూ. 1,000/-

టెండర్లు ఎట్టి కారణం చూపిగాని, చూపకుండా గాని, వాయిదా వేయుటకు గాని, తిరస్కరించుటకు గాని పూర్తి అధికారం ఈ గ్రామ పంచాయితీ, అందులకు సంబంధించిన అధికారులదై యుండును. పూర్తి షరతులు, ఇతర వివరములు కార్యాలయ పనివేళల యందు అడిగి తెలుసుకొనవలెను.

సం/- టి.కూర్మారావు,
కార్యనిర్వాహణాధికారి, గ్రామపంచాయితీ, పాతపట్నం

సంక్షిప్తంగా...

చెట్టు వేలం

పొందూరు: వర్షాల కారణంగా మండల పరిషత్ కార్యాలయంలో కూలిన చెట్టుకు మంగళవారం వేలం వేశారు. పొందూరుకు చెందిన పైడి పోలయ్య రూ.32 వేలకు దక్కించుకున్నారు. ఎంపీడీఓ సీపాన హరిహరరావు ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు.

మహిళా పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం



మహిళా కార్మికులను సన్మానిస్తున్న దృశ్యం

పాతపట్నం: స్థానిక పంచాయతీలో పనిచేస్తున్న మహిళా పారిశుద్ధ్య కార్మికులకు రామరాజు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు. కేథారేశ్వర ఆలయం సమీపంలో 10 మహిళా కార్మికులకు ట్రస్ట్ అధ్యక్షుడు పి.రామరాజు సత్కరించారు. శిష్టు షణ్ముఖరావు, మీశాల చిన్నారావు, చింతల యాకాశి, పోతల మోహనరావు, సీహెచ్ గణపతి, పి.రవి, నెయ్యిల రాము తదితరులు పాల్గొన్నారు.

వివేకానందుడి సేవలు చిరస్మరణీయం

ఆమదాలవలస: స్వామి వివేకానందుడి సేవలు చిరస్మరణీయమని ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ పీఓ జె.రవిబాబు అన్నారు. పట్టణంలోని ధర్మారావు క్వార్టర్స్లో గల అరుణోదయ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ, నెహ్రూ యువ కేంద్రం, ఆదిలీల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన వివేకనందుడి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివేకానందుడి సేవలను కొనియాడారు. డాక్టర్ పైడి మోజేష్ రాజు, చిట్టిబాబు, సొసైటీ అధ్యక్షుడు అరుణ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నందికొండలో పారిశుద్ధ్య పనులు



డ్రైనేజీని శుభ్రం చేస్తున్న దృశ్యం

నరుబుజ్జిలి: సరుబుజ్జిలి పంచాయతీ నందికొండ గ్రామంలో మంగళవారం పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. మురుగు కాలువల్లో ఉన్న చెత్తను తొలగించారు. బోర్లు, నేలబావులు వద్ద క్లోరినేషన్ చేశారు. వైఎస్సార్సీపీ నాయకుడు బొడ్డేపల్లి హరి, సర్పంచ్ బొడ్డేపల్లి చాందిని వెంకటసూర్య తదితరులు పాల్గొన్నారు.

వీధులు శుభ్రం



ట్రాక్టర్ ద్వారా చెత్తను తరలిస్తున్న దృశ్యం

ఎల్.ఎన్.పేట: దబ్బపాడు గ్రామ వీధుల్లోని డ్రైనేజీలను శుభ్రపర్చినట్లు సర్పంచ్ ముద్దాడ మోహిని మంగళవారం తెలిపారు. సంక్రాంతి నేపథ్యంలో గ్రామ వీధులను పరిశుభ్రం చేసినట్లు చెప్పారు. వైఎస్సార్సీపీ నాయకుడు ముద్దాడ లక్ష్మణరావు పర్యవేక్షించారు.

నేడు వాహనాల వేలం

కొత్తూరు: స్థానిక సెబ్ పోలీస్ స్టేషన్ పరిధిలో పలు కేసుల్లో సీజ్ చేసిన రెండు ఆటోలు, బైక్లకు ఈ నెల 11 తేదీన ఉదయం 10.30 గంటలకు వేలం వేయనున్నారు. ఈ మేరకు ఎస్ఐ ప్రభాకరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్నవారు రూ.వెయ్యి ధరవాత్తు చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని పేర్కొన్నారు.